క్లుప్తంగా

పోలీస్‌స్టేషన్ తనిఖీ



మొక్క నాటుతున్న డీఎస్పీ ఉమేందర్

తాంసి: ఎన్నికలు సమీపిస్తున్నందున పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వర్తించాలని ఆదిలాబాద్ డీఎస్పీ ఉమేందర్ సూచించారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ ఆవరణలో సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. రికార్డులను పరిశీలించి ఎస్సైని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట రూరల్ సీఐ సైదారావు, ఎస్సై శివరాం, ఏఎస్సై కేశవ్ స్వామి, సిబ్బంది పాల్గొన్నారు.

వైద్య శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలి



విద్యార్థులను పరీక్షిస్తున్న వైద్యులు

తలమడుగు: జిల్లా న్యాయసేవ ఆధ్వర్యంలో నిర్వహించే వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయసేవ అధికార ప్రధాన కార్యదర్శి క్షేమా దేశ్‌పాండే, జిల్లా జూనియర్ సివిల్ జడ్జి దుర్గారాణి కోరారు. సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని మండలంలో లింగి వృద్ధాశ్రమంలో వైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో గంగారం, అలశోక్, ఉమేశ్, పోచన్న, శివన్న, తదితరులు పాల్గొన్నారు.

నేరడిగొండ: వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యంగా ఉండవచ్చని నేరడిగొండ పీహెచ్‌సీ వైద్యుడు ఎండీ సద్దాం అన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని సోమవారం మండలంలోని లఖంపూర్ ఆశ్రమోన్నత పాఠశాలలో వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు.

కేంద్రం నిధులతోనే అభివృద్ధి పనులు

ఇచ్చోడ: కేంద్ర ప్రభుత్వ నిధులతోనే రాష్ట్రంలో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని బీజేపీ మండల అధ్యక్షుడు కేంద్రే నారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని సుభాష్‌నగర్ కాలనీలో ఎంపీ నిధులతో రూ.4 లక్షలతో సీసీరోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొల్లూరి చంద్రశేఖర్, జాదవ్ గోపాల్, పెరమండ్ల పోశెట్టి పాల్గొన్నారు.

వేతన పెంపుపై సంబురాలు

కైలాస్‌నగర్: పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)లో విధులు నిర్వర్తిస్తున్న రిసోర్సు పర్సన్ల వేతనాలను ప్రభుత్వం రూ.2వేలు పెంచడంపై హర్షం వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ.. సోమవారం జిల్లా కేంద్రంలో సంబురాలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే జోగు రామన్నల ఫ్లెక్సీకి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో డీఎంసీ శ్రీనివాస్, ఆర్పీల అధ్యక్షురాలు చెన్నమ్మ, కార్యదర్శి మంజూష, కోశాధికారి నీరజ, ఉమాదేవి, విఠాబాయి పాల్గొన్నారు.

స్వదేశీ జాగరణ మంచ్ జిల్లా కోకన్వీనర్‌గా సతీశ్

గుడిహత్నూర్: స్వదేశీ జాగరణ మంచ్ ఆదిలాబాద్ జిల్లా కోకన్వీనర్‌గా గుడిహత్నూర్ మండల కేంద్రానికి చెందిన నాగుల సతీశ్ నియమితులయ్యారు. సతీష్‌ను జిల్లా కోకన్వీనర్‌గా నియమిస్తున్నట్లు స్వదేశీ జాగరణ మంచ్ రాష్ట్ర కన్వీనర్ హరీష్‌బాబు తెలిపారు. స్వదేశీ, స్వాభిమానం, స్వావలంబన దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

క్రీడల్లో రాణించాలి

ఆదిలాబాద్: విద్యార్థులు, యువత క్రీడల్లో రాణించాలని మున్సిపల్ చైర్మన్ జోగు ప్రేమేందర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని డైట్ కళాశాల మైదానంలో క్రీడాకారులకు కిట్లు పంపిణీ చేశారు. క్రీడాకారుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేలా రాష్ట్ర ప్రభుత్వం క్రీడా సామగ్రిని పంపిణీ చేస్తుందన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అజయ్, రంగినేని శ్రీనివాస్, శంకర్, పీడీ సందీప్, ఇమ్రాన్, ముస్తఫా పాల్గొన్నారు.

సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలి

ఉట్నూర్‌రూరల్: గిరిజన సంక్షేమ శాఖలో నాల్గో తరగతి ఉద్యోగులుగా పనిచేస్తున్న తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని సంఘం ఉమ్మడి జిల్లా గౌరవ అధ్యక్షుడు కేబీసీ నారాయణ కోరారు. సోమవారం పలు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జెడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్, ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్, ఐటీడీఏ డీడీ దిలీప్‌కుమార్‌కు అందజేశారు.



నార్నూర్: గాంధీచౌక్ వద్ద..



ఇంద్రవెల్లి: పాల్గొన్న నాయకులు



నేరడిగొండ: నివాళులర్పిస్తున్న అనిల్ జాదవ్



ఇచ్చోడ: నివాళులర్పిస్తున్న తహసీల్దార్



తాంసి: నివాళులర్పిస్తున్న సర్పంచ్, గ్రామస్తులు



సిరికొండ: పూలమాల వేస్తున్న ప్రజాప్రతినిధులు

ఘనంగా గాంధీ జయంతి

- నివాళులర్పించిన నాయకులు, అధికారులు

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. గాంధీ చిత్రపటానికి, విగ్రహానికి నాయకులు, అధికారులు నివాళులర్పించారు. ఉట్నూర్ ఐటీడీఏ కార్యాలయంలో డీడీ దిలీప్‌కుమార్, అధికారులు జయంతి వేడుకలు నిర్వహించారు. కాంగ్రెస్ కార్యాలయంలో టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెడ్మ భొజ్జు పటేల్ నివాళులర్పించారు. బోథ్ మండల కాంగ్రెస్ కార్యాలయంలో, సొనాలలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో గాంధీజీ జయంతిని నిర్వహించారు. బోథ్ మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్‌జాదవ్, ఎంపీపీ తుల శ్రీనివాస్, జెడ్పీటీసీ సంధ్యారాణి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ ఆర్ఎం సోలోమన్, డిప్యూటీ ఆర్ఎం ప్రణీత్, సురేష్ చౌహాన్ పాల్గొన్నారు. బేల ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో మహేందర్‌కుమార్, ఎంపీవో సుమీర్‌హైమద్ గాంధీ జయంతిలో పాల్గొని నివాళులర్పించారు. గాంధీజీ అడుగుజాడల్లో నడవాలని బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. నేరడిగొండ మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. గాంధీచూపిన మార్గంలో నడవాలని ఇచ్చోడ తహసీల్దార్ తుకారాం అన్నారు. గాంధీ చిత్రపటానికి నివాళులర్పించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ప్రీతంరెడ్డి, ఎంపీడీవో రాంప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



ఉట్నూర్‌రూరల్: పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు



ఆదిలాబాద్: గాంధీజీ వేషధారణలో నిరంజన్



బేల: నివాళులర్పిస్తున్న ఎంపీడీవో, నాయకులు



తలమడుగు: కజ్జర్లలో..



బోథ్: సొనాలలో..

జవాన్‌కు ఘన స్వాగతం



జవాన్‌ను సన్మానిస్తున్న గ్రామస్తులు

బోథ్: 17 ఏళ్ల పాటు ఆర్మీలో జవానుగా విధులు నిర్వర్తించి, సొంత గ్రామానికి వచ్చిన గణపతి భగవాన్ కేంద్రేను సొనాల, కౌఠ(కె) గ్రామస్తులు సోమవారం ఘనంగా సన్మానించారు. దేశసేవ చేసి వచ్చిన ఆయనకు ఘన స్వాగతం పలికారు. సొనాల నుంచి కౌఠ(కె) వరకు ర్యాలీ నిర్వహించారు.

విజయవంతం చేయండి

బోథ్: నిర్మల్ జిల్లా కేంద్రంలో మంగళవారం నిర్వహించే మహాగౌడ సభను విజయవంతం చేయాలని గౌడ సంఘం నాయకులు కోరారు. సోమవారం సభ వాల్‌పోస్టర్ ఆవిష్కరించారు. నాయకులు అతికం బాబాగౌడ్, సత్యపాల్ గౌడ్, రతన్ గౌడ్, కిష్టాగౌడ్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం

ఎదులాపురం: జిల్లా కేంద్రంలోని న్యూహౌసింగ్ బోర్డ్ జోన్ 1 కాలనీ కార్యవర్గాన్ని సోమవారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా చంద్రశేఖర్ రెడ్డి, అధ్యక్షుడిగా శ్రీకాంత్, ఉపాధ్యక్షుడిగా శివన్న, సుభాష్, నాగేశ్వరరావు, విజయరావ్, ప్రధాన కార్యదర్శిగా ఈశ్వర్, కోశాధికారిగా రాజేశ్వర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా వినోద్ రెడ్డి, తులసిరామ్, దయాకర్లను ఎన్నుకున్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమ్మె



వినతిపత్రం అందజేస్తున్న కార్మికులు

తాంసి: సమస్యలను పరిష్కరించాలని మధ్యాహ్న భోజన కార్మికులు భీంపూర్ మండల కేంద్రంలో సమ్మె చేపట్టారు. తహసీల్దార్ కార్యాలయం ఎదుట చేపట్టిన సమ్మెలో కార్మికులు పెండింగ్ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. అనంతరం గాంధీ గాంధీ చిత్రపటానికి సమస్యతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికులు తులసీబాయి, లలిత, కళాబాయి, రాధ తదితరులు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి



అవగాహన కల్పిస్తున్న ఆరోగ్యమిత్ర విశ్వనాథ్

తాంసి: ఆరోగ్యశ్రీ, ఆయుష్మాన్ భారత్ నిరుపేదలకు వరం లాంటిదని ఆరోగ్యశ్రీ మిత్ర విశ్వనాథ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంతో పాటు పొన్నారి, హస్నాపూర్ గ్రామాల్లో ఆయుష్మాన్ భారత్ సేవలపై అవగాహన కల్పించారు. ఆయుష్మాన్ భారత్ కార్డుకోసం ప్రతిఒక్కరూ ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కృష్ణ, అశోక్, నర్సింగ్, వైస్ ఎంపీపీ రేఖ పాల్గొన్నారు. భీంపూర్ మండల కేంద్రంతో పాటు అందర్‌బంద్, కరంజి(టి), ధనోర, గిరిగాం గ్రామాల్లో ఆయుష్మాన్ భారత్ సేవలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెచ్ఈవో జ్ఞానేశ్వర్, సర్పంచ్ లింబాజీ, నరేందర్, అజయ్, వైద్యసిబ్బంది సుజాత, విజయలక్ష్మి, సరస్వతి, జానాబాయి పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం



నివాళులర్పిస్తున్న శ్రీధర్‌బాబు, నాయకులు

ఇంద్రవెల్లి: రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో అమలు కమిటీ చైర్మన్, ఎమ్మెల్యే శ్రీధర్‌బాబు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో గాంధీజయంతి కార్యక్రమానికి హాజరయ్యారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మహనీయుడి బాటలో ప్రతిఒక్కరూ నడవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు ఉత్తం, ఖయ్యూం, ఎండీ జహీర్, జితేందర్, లక్ష్మి, ప్రకాశ్, అజయ్, మానిక్‌రావ్, భగవాన్ పాల్గొన్నారు.

గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి

ఉట్నూర్‌రూరల్: గిరిజనుల సమస్యలు పరిష్కరించాలని టీపీసీసీ మెనిఫెస్టో కమిటీ చైర్మన్ శ్రీధర్ బాబు డిమాండ్ చేశారు. సోమవారం ఉట్నూర్ కాంగ్రెస్ కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకల్లో పాల్గొన్నారు. గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గిరిజనేతరుల, గిరిజనుల, దళితుల సమస్యలను పరిష్కరిస్తామన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే జోగు రామన్న



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జోగు రామన్న

ఎదులాపురం: ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. ఆదిలాబాద్ పట్టణంలోని తిర్పెల్లి ఖబరస్తాన్‌లో రూ.65 లక్షల నిధులతో చేపట్టనున్న అభివృద్ధి పనులను సోమవారం ప్రారంభించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. మసీదుల్లో మౌలిక వసతులు కల్పించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జహీర్ రంజాని, కౌన్సిలర్ సాయిప్రణయ్, సాజిదొద్దీన్, యూనుస్ అక్బాని పాల్గొన్నారు.

గాంధీజీ అడుగుజాడల్లో నడవాలి

గాంధీజీ అడుగుజాడల్లో నడవాలని ఆదిలాబాద్ ఎమ్మెల్యే జోగు రామన్న అన్నారు. సోమవారం పట్టణంలోని గాంధీచౌక్‌లో ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీఆర్‌వో రమేశ్ రాథోడ్, డీవైఎస్‌వో వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు అజయ్, బండారి సతీష్, అశోక్ స్వామి, మెట్టు ప్రహ్లాద్ పాల్గొన్నారు.

'స్పష్టమైన హామీ ఇవ్వాలి'



ఆందోళన చేస్తున్న ఆశ కార్యకర్తలు

జైనథ్: ప్రభుత్వం నుంచి స్పష్టమైన హామీ వచ్చే వరకు పోరాటం ఆపేది లేదని ఆశ కార్యకర్తల సంఘం మండల అధ్యక్షులు సవిత అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. తమతో ప్రభుత్వం వెట్టి చాకిరీ చేయించుకుంటుందని ధ్వజమెత్తారు. కనీస వేతనం, పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ కల్పించాలన్నారు.

ఇంద్రవెల్లి: ఆశ వర్కర్ల డిమాండ్లు నెరవేర్చాలని ఆశ వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు కాంత అన్నారు. సోమవారం మహాత్మాగాంధీ చిత్రపటానికి వినతిపత్రం అందజేసి, నిరసన తెలిపారు. ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఆశ వర్కర్లు కనక తుల్సీబాయి, సుమిత్ర, నాగుబాయి, జంగుబాయి, లక్ష్మీబాయి పాల్గొన్నారు.

గ్రూపులుగా విభజించి బోధించాలి



మాట్లాడుతున్న జీసీడీవో మెస్రం ఛాయ

బేల: పదో తరగతి విద్యార్థులను ఏ, బీ, సీ, డీ గ్రూపులుగా విభజించి, బోధించాలని ఐటీడీఏ జీసీడీవో మెస్రం ఛాయ ఉపాధ్యాయులకు సూచించారు. సోమవారం మండలంలోని చంపెల్లి ఎస్టీ బాలికల ఆశ్రమ పాఠశాలను తనిఖీ చేశారు. విద్యార్థుల ఆరోగ్య రికార్డులు, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ.. పదో తరగతి విద్యార్థులందరూ 10జీపీ సాధించే విధంగా ఉపాధ్యాయులు, సీఆర్టీలు కృషి చేయాలన్నారు.

ఆదివాసీలకు బీజేపీ నాయకుల మద్దతు



మద్దతు తెలుపుతున్న సుహాసినిరెడ్డి

ఆదిలాబాద్: జిల్లా కేంద్రంలోని కుమురం భీం కాలనీలో నివాసం ఉంటున్న ఆదివాసీలకు ఇంటి స్థలాలు, ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ.. తుడుందెబ్బ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రం నుంచి హైదరాబాద్ ప్రగతిభవన్ వరకు పాదయాత్రను ప్రారంభించారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చిట్యాల సువాసన రెడ్డి వారికి మద్దతు తెలిపారు. ఆదివాసీలకు వెంటనే ఇళ్ల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీజేపీ జిల్లా నాయకులు లోక ప్రవీణ్ రెడ్డి, పాయల్ శరత్, తదితరులు పాల్గొన్నారు.

అడుగడుగునా అవస్థలే..

- తరోడ బస్‌స్టాప్ వద్ద వసతులు కరువు
- సమయానికి రాని ఆర్టీసీ బస్సులు



ఆర్టీసీ బస్‌లో ఎక్కేందుకు ఎగబడుతున్న జనం

జైనథ్: మండలంలోని తరోడ గ్రామ సమీపంలో 353– బి జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన తాత్కాలిక ఆర్టీసీ బస్‌స్టాప్ వద్ద కనీస వసతులు లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఫిబ్రవరిలో రహదారిపై ఉన్న పాత వంతెన పూర్తిగా కుంగిపోవడంతో ఎన్‌హెచ్ఏఐ అధికారులు రాకపోకలు నిలిపివేశారు. అప్పటి నుంచి జనం వంతెన మీదుగా కాలినడకన ప్రయాణం సాగించారు. అ యితే కుంగిన వంతెన వద్ద భోరజ్ వైపు ఏర్పాటు చేసిన తాత్కాలిక ఆర్టీసీ బస్‌స్టాప్ వద్ద నీడ లేకపోవడంతో ప్రజలకు తిప్పలు తప్పడం లేదు. ఇటీవల వర్షాలకు ఇబ్బంది పడిన ప్రయాణికులు, ప్రస్తు తం ఎండ ధాటికి బేజారవుతున్నారు. సకాలంలో బస్సులు లేక ప్రైవేట్ వాహనాలను ఆశ్రయిస్తున్నారు.

సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె



అంగన్‌వాడీల మానవహారం



మాట్లాడుతున్న గంగయ్య

ఇచ్చోడ: అంగన్‌వాడీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏఐటీయూసీ మండల కార్యదర్శి కల్లెపెల్లి గంగయ్య డిమాండ్ చేశారు. సోమవారం సమ్మెలో పాల్గొని మాట్లాడారు. 22 రోజులుగా సమ్మె చేసినా.. ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు.

నార్నూర్: అంగన్‌వాడీ, ఆశ కార్యకర్తలు మండల కేంద్రంలోని గాంధీచౌక్ వద్ద సోమవారం వినూత్న నిరసన చేపట్టారు. అంగన్‌వాడీలు మానవహారం నిర్వహించారు. ఆశ కార్యకర్తలు గాంధీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. నాయకులు మాట్లాడుతూ.. ఉద్యోగ భద్రత, పని తగ్గ వేతనం చెల్లించాలి డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు.

తాంసి: ఉద్యోగ భద్రతచ వేతనం పెంచాలని చేపట్టిన సమ్మె సోమవారం 22వ రోజుకు చేరింది. భీంపూర్‌లో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేసి నిరసన తెలిపారు. అంగన్‌వాడీలకు భీంపూర్ జెడ్పీటీసీ సుధాకర్, సర్పంచ్ లింబాజీ మద్దతు తెలిపారు. కార్యక్రమంలో అంగన్‌వాడీలు మీరాబాయి, సుజాత, రాణి, గంగమ్మ పాల్గొన్నారు.

వైద్యరంగానికి పెద్దపీట

ఉట్నూర్‌రూరల్: బీఆర్ఎస్ ప్రభుత్వం వైద్యరంగానికి పెద్దపీట వేస్తుందని జెడ్పీ చైర్మన్ జనార్దన్ రాథోడ్, ఖానాపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి జాన్సన్ నాయక్ అన్నారు. సోమవారం ప్రభుత్వ ఆసుపత్రి వైద్య సేవలపై ఆరా తీశారు. పేదలకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. ఎంపీపీ జైవంత్‌రావు, వైస్ ఎంపీపీ బాలాజీ, బీఆర్ఎస్‌వీ జిల్లా అధ్యక్షుడు ధరణి రాజేశ్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

నిధులు మంజూరు

తాంసి: భీంపూర్ మండలంలోని గుబిడి గ్రామంలో సవారిబంగ్లా షెడ్డు నిర్మాణానికి ప్రభుత్వం నుంచి రూ.5 లక్షల నిధులు మంజూరయ్యాయి. సోమవారం ప్రొసీడింగ్ కాపీని డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, బీఆర్ఎస్ బోథ్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ గ్రామస్తులకు అందజేశారు.

నేడు దర్గా జాతర

తాంసి: భీంపూర్ మండలంలోని అర్లి(టి) గ్రామ సమీపంలోని గుట్టపై కొంచవలి దర్గా జాతర మంగళవారం నిర్వహించనున్నట్లు గ్రామపెద్ద రవూఫ్ తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు.

చెక్కుల పంపిణీ

జైనథ్: మండలంలోని ఖాప్రి గ్రామంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను సోమవారం పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన బద్దం రాధాబాయికి రూ. 37,000, ఎల్మ గీతకు రూ. 12,000, ఏనుగు నరేశ్‌రెడ్డికి రూ. 11,000 చొప్పున మంజూరైన చెక్కులను సర్పంచ్ ఎల్టి రమీల వెంకట్ రెడ్డి అందజేశారు.

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి

ఇంద్రవెల్లి: వ్యాపారస్తులు, ప్రజలు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి, పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ కోరెంగా గాంధారి అన్నారు. సోమవారం గ్రామసభ ఏర్పాటు చేశారు. ప్రజలు స్వచ్ఛత పాటిస్తూ.. చెత్తాచెదారాన్ని వాహనాల్లో వేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు మహ్మద్ అంజద్, పంచాయతీ ఈవో సంజీవ్‌రావ్, వైద్యాధికారి శ్రీకాంత్ పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధికి సహకరించాలి

ఇచ్చోడ: గ్రామాభివృద్ధికి ప్రతిఒక్కరూ సహకరించాలని ఇచ్చోడ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చౌహాన్ సునీత అన్నారు. సోమవారం పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో మాట్లాడారు. ఉపాధిహామీ పథకం కింద పంచాయతీ పరిధిలో రూ. 80 లక్షలతో సీసీరోడ్ల నిర్మాణాలు చేపట్టినట్లు తెలిపారు. సమావేశంలో ఉపసర్పంచ్ లోక శిరీష్‌రెడ్డి, ఈవో సూర్యప్రకాశ్, ఎల్‌డీసీ వెంకన్న, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

పరామర్శ

ఆదిలాబాద్‌రూరల్: మావల మండలంలోని కేఆర్కే కాలనీకి చెందిన ఆర్టిస్ట్ ధ్యానవత్ రమేశ్ తండ్రి ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న మావల జెడ్పీటీసీ నల్ల వనిత సోమవారం బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు.

న్యూట్రిషన్ కిట్లు పంపిణీ

ఆదిలాబాద్‌టౌన్: పుట్టబోయే బిడ్డతో పాటు తల్లి ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం న్యూట్రిషన్ కిట్లను అందజేస్తుందని కౌన్సిలర్ బండారి సతీష్ అన్నారు. పట్టణంలోని హమాలివాడ అర్బన్‌హెల్త్ సెంటర్‌లో సోమవారం గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు పంపిణీ చేశారు. వైద్యాధికారి అవినాష్, సిబ్బంది పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కు రాజీనామా

ఎదులాపురం: బీఆర్ఎస్ సభ్యత్వానికి మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు, ఓసీ సంఘాల జిల్లా అధ్యక్షుడు జనగం సంతోష్ రాజీనామా చేసినట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో సోమవారం మాట్లాడారు. ఓసీ కార్పొరేషన్ ఏర్పాటు, ఉద్యోగాలు కల్పించలేదన్నారు.

మౌలిక వసతుల కల్పనకు కృషి

నేరడిగొండ: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. రూ.15 లక్షల నిధులతో సోమవారం మండల కేంద్రంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచులు పెంట వెంకటరమణ, మహేందర్, ఎంపీపీ రాథోడ్ సజన్, మండల కన్వీనర్లు శివారెడ్డి, తోట వెంకటేశ్, మేకల నాగయ్య యాదవ్ పాల్గొన్నారు.

యువత బీఆర్ఎస్ వైపే ఉన్నారు

బోథ్: యువత బీఆర్ఎస్ వైపే ఉన్నారని బోథ్ బీఆర్ఎస్ అభ్యర్థి అనిల్ జాదవ్ అన్నారు. సోమవారం మండలంలోని కౌఠ(బి) గ్రామంలో జైశ్రీరాం యూత్ సభ్యులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఎంపీపీ తుల శ్రీనివాస్, జెడ్పీటీసీ సంధ్యారాణి, ఆత్మచైర్మన్ మల్లెపూల సుభాష్, స్వామి, ప్రమోద్ పాల్గొన్నారు.